శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్, గుంటూరు

29వ లలితకళా ఉత్సవం -డిసెంబర్ 10, 2026

లలితకళలను ప్రోత్సహించడం కోసం బాల కుటీర్ గత 31 సంవత్సరాలుగా సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన గరిగె ప్రభావతి స్మృతి దినోత్సవం సందర్భంగా లలితకళా ఉత్సవాన్ని జరుపుతున్నది. ప్రతిభావంతులైన బాలలకు "ప్రతిభా పల్లవం" పురస్కారాన్ని, బాలసేవా తత్పరులకు "మంగాదేవి విశిష్ట సేవా" పురస్కారాన్నీ, బాల సాహితీవేత్తలకు "మంగాదేవి బాల సాహిత్య" పురస్కారాన్నీ, మహిళాభ్యున్నతికి విశేష సేవ చేస్తున్న అతివలకు "మాలతీ ప్రమదా" పురస్కారాన్ని అందజేసి సత్కరిస్తున్నది.

అంతేగాక బాలలలోని సృజనాత్మకతను ప్రోత్సహించుటకు బాల కుటీర్ రాష్ట్రస్థాయిలో వివిధ పోటీలను నిర్వహిస్తున్నది. మీ పాఠశాల విద్యార్థులను ఈ పోటీలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తారని ఆశిస్తూ...

– బాల కుటీర్ కుటుంబం

గరిగె ప్రభావతి స్మారక సంగీత పోటీలు - డిసెంబర్ 10, ఉదయం 9:00 గంటలకు ప్రారంభం
శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్, శ్యామలా నగర్‌లో మాత్రమే.



బాల కుటీర్ వ్యవస్థాపకులలో ఒకరైన స్వర్గీయ ప్రభావతి గారికి పిల్లల పట్ల, లలితకళల పట్ల అమితమైన ప్రేమ. సంగీతమంటే ఎనలేని ప్రీతి. అందుకు ప్రతిగా, ఆమె మధుర స్మృతిగా ప్రతి సంవత్సరం ఆమె వర్ధంతి అయిన డిసెంబర్ 10ని బాల కుటీర్ బాలల సంగీతోత్సవంగా నిర్వహిస్తోంది.

గాత్రము, వాద్యము (రాగ ప్రధానం, తాళ ప్రధానం), బృందగానము

నియమాలు

- **గాత్రము (సోలో– త్యాగరాజస్వామి కృతి) :** ప్రతి పాఠశాల తరపున ప్రతి విభాగం నుంచి ఇద్దరు విద్యార్థులు పాల్గొనవచ్చు. ప్రదర్శన 5 నిమిషాలకు మించరాదు. ప్రక్క వాద్యములు అనుమతించబడవు. శృతి బాక్సు అనుమతించబడును.
- **వాద్యము (సోలో – రాగ ప్రధానం, తాళ ప్రధానం) :** ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క పోటీలో ఒక్కొక్క విభాగం నుండి ఇద్దరు విద్యార్థులకు ప్రవేశం. ప్రదర్శన 5 నిమిషాలకు మించరాదు.
- **బృందగానం (దేశభక్తి గీతాలు) :** ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి 5–6 సభ్యుల బృందమునకు ప్రవేశం. ప్రదర్శన 5 నిమిషాలకు మించరాదు. ప్రక్క వాద్యములు అనుమతించబడవు. శృతి బాక్సు అనుమతించబడును.

క్రింది రాష్ట్రస్థాయి సృజనాత్మక పోటీలు నిర్వహించు తేదీ - 23 నవంబర్ 2026

పోటీలు	అంశం ప్రకటన	పోటీల సమయం	రిజిస్ట్రేషన్ మరియు ఇతర వివరములు
లేఖా రచన	9.30	ఉదయం 10.30-11.30	రిజిస్ట్రేషన్ ఆఖరి తేది 18 నవంబర్ 2026 (ఆన్‌లైన్ మాత్రమే) రిజిస్ట్రేషన్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి. utsav@svbk.in 9390115487, 9281861612 (ఉ.8గం. - సా.6గం.) Visit www.svbk.in
కథా రచన	10.30	ఉదయం 11.30-12.30	**విభాగములు** సీనియర్స్ (8,9,10 తరగతులు), జూనియర్స్ (5,6,7 తరగతులు)
కవితా రచన	10.30	ఉదయం 11.30-12.30	**గమనిక** 1. ఒకే సమయములో జరుగు వేర్వేరు పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు ముందుగా నిర్వాహకులను సంప్రదించగలరు. 2. విజేతల ఎంపికలో న్యాయనిర్ణేతల నిర్ణయాన్ని గౌరవించవలెను. 3. కార్యక్రమము మరియు పోటీలు నిర్వహించు విషయములో తుది నిర్ణయము నిర్వాహకులదే. 4. సృజనాత్మక పోటీలలో ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క పోటీలో ప్రతి విభాగం నుండి ఐదుగురు విద్యార్థులు తెలుగు లేదా ఇంగ్లీషులో పాల్గొనవచ్చు అట్ట, కలము తెచ్చుకొనవలెను. కాగితము ఇవ్వబడును. ప్రకటించిన అంశంపై లేఖ/కథ/కవిత వ్రాయాలి. యూనిఫాం అనుమతించబడును.
కాగితపు బొమ్మలు	1.00	మధ్యాహ్నం 2.00-3.00	
చిత్ర లేఖనం	1.30	మధ్యాహ్నం 2.30-3.30	

పోటీల వేదికలు - 23 నవంబర్ 2026
పాల్గొనేవారు తమకు అనుకూలమైన ఏ వేదికలోనైనా పాల్గొనవచ్చు

1. **శ్రీ వెంకటేశ్వర బాల కుటీర్,** శ్యామలా నగర్, గుంటూరు
2. **చేతన చారిటబుల్ ట్రస్ట్,** చౌడవరం, గుంటూరు
3. **హిందీ ప్రేమీ మండలి మహావిద్యాలయం,** నాజరు పేట, తెనాలి



చి. కర్వారపు దేవీ చైతన్య మరియు శ్రీ కర్వారపు సూర్యప్రకాష్ స్మారక చిత్రలేఖన పోటీలు



బాల కుటీర్ పూర్వ విద్యార్థిని చి. దేవీ చైతన్యకు మరియు ఆమె తండ్రి సూర్యప్రకాష్ గారికి చిత్రలేఖనంపై ఉన్న ఆసక్తికి గుర్తుగా రాష్ట్రస్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహించబడుతున్నవి.

నియమాలు

- ప్రతి పాఠశాల తరపున ఒక్కొక్క విభాగం నుండి అయిదుగురు విద్యార్థులు అనుమతించబడుదురు.
- A4 డ్రాయింగ్ షీట్ ఇవ్వబడును. అట్ట, రంగులు, బ్రష్, పెన్సిల్ మొదలైనవి తెచ్చుకొనవలెను. ప్రకటించిన అంశంపై చిత్రము గీయవలెను.

దేశరాజు రేణుక స్మారక సృజనాత్మక రచనా పోటీలు



బాల కుటీర్ కుటుంబానికి అత్యంత ఆత్మీయురాలైన స్వర్గీయ దేశరాజు రేణుక గారి జ్ఞాపకార్థం రాష్ట్రస్థాయి లేఖా రచన మరియు కథా రచన పోటీలు నిర్వహించబడుతున్నవి.



శ్రీమతి సూరపనేని అంజనం, శ్రీమతి సూరపనేని విమలాదేవి స్మారక కవితా రచన పోటీలు

బాల కుటీర్‌కు ఆత్మీయురాలైన స్వర్గీయ శ్రీమతి సూరపనేని విమలాదేవి గారు మరియు వారి తల్లి గారైన స్వర్గీయ శ్రీమతి సూరపనేని అంజనం గారి స్మృతిగా రాష్ట్రస్థాయి కవితా రచన పోటీలు నెలకొల్పబడినవి.

శ్రీ బొప్పూడి స్టాలిన్ బాబు స్మారక కాగితపు బొమ్మల పోటీలు



బాల కుటీర్ తో ఎన్నో వసంతాల అనుబంధం కలిగి ఉన్న స్వర్గీయ శ్రీ బొప్పూడి స్టాలిన్ బాబు గారి స్మారకార్థం కాగితపు బొమ్మల తయారీ (పేపర్ క్రాఫ్ట్) పోటీలు నెలకొల్పబడినవి.

నియమాలు

- పేపర్ క్రాఫ్ట్ తయారీకి పర్యావరణ హితమైన రంగుల కాగితాలు, చార్ట్ పేపర్లు, కత్తెర, గమ్, స్కేలు, పెన్సిల్ వంటి అవసరమైన పరికరాలను విద్యార్థులే తీసుకురావాలి. ముందుగా తయారుచేసి తీసుకువచ్చిన వస్తువులను అనుమతించరు.
- ఇచ్చిన అంశానికి అనుగుణంగా పేపర్ క్రాఫ్ట్ రూపొందించాలి. వ్యక్తిగతంగా మాత్రమే పాల్గొనాలి. గ్రూప్ అనుమతించబడదు.

వ్యక్తిగత బహుమతులు

వ్యక్తిగత పోటీలన్నింటియందు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములలో నిలచిన విజేతలకు నగదు, జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రము ఇవ్వబడును.

నర్వోత్తమ	**– ₹2,000/-**
విశిష్టోత్తమ	**– ₹1,500/-**
ఉత్తమ	**– ₹1,000/-**

బృందగాన బహుమతులు

ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములలో నిలచిన బృందములకు నగదు, సభ్యులందరికీ జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రములు ఇవ్వబడును. గెలిచిన బృందాల గురువులు సత్కరింపబడతారు.

	బృందమునకు	గురువునకు
సర్వోత్తమ	₹5,000/-	₹4,000/-
విశిష్టోత్తమ	₹4,000/-	₹3,000/-
ఉత్తమ	₹3,000/-	₹2,000/-

రిజిస్ట్రేషన్ నియమాలు

1. పాఠశాలలు తమ విద్యార్థుల వివరములతో కూడిన పాఠశాల ధ్రువీకరణ పత్రమును రిజిస్ట్రేషన్ ఫామ్ లో అప్‌లోడ్ చేయాలి.
2. పాఠశాలలు వెనుక ఇవ్వబడిన QR కోడ్ స్కాన్ చేసి లేదా స్కూల్ వెబ్‌సైట్ www.svbk.in లో ఇచ్చిన గూగుల్ ఫామ్ లింకు నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.
3. పోటీలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఆన్లైన్‌లో మాత్రమే జరుగును. ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు ఆమోదించబడవు.
4. స్పాట్ రిజిస్ట్రేషన్ / వ్యక్తిగత నమోదులు అనుమతించబడవు.
5. రిజిస్టర్ చేసుకున్న విద్యార్థి / విద్యార్థులు ఏదేని కారణంగా రాలేని పక్షంలో, వారి బదులుగా వచ్చే విద్యార్థి / విద్యార్థులు పాఠశాల ధ్రువీకరణ పత్రాన్ని పోటీ రోజున తెచ్చుకొనవలెను.
6. 23 నవంబర్ 2026న జరిగే పోటీల విజేతలకు డిసెంబర్ 10న జరుగు లలితకళా ఉత్సవంలో బహుమతి ప్రదానం జరుగును.